19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 01 మే 2025 పేజీలు : 8

## సమానత్వం కోసం బసవేశ్వరుడు పాటుపడ్డారు



**జగిత్యాల ప్రతినిధి:** బసవేశ్వరుడు సమానత్వం, సామాజిక న్యాయం కోసం బోధనలు చేశారాని బసవేశ్వర జయంతి రాష్ట్ర ఉత్సవ కమిటీ సభ్యులు, జగిత్యాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటి జగదీశ్వర్ అన్నారు. బుధవారం బసవేశ్వర జయంతిని రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో అధికారికంగా నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారని జగదీశ్వర్ తెలిపారు. బసవేశ్వరుడి బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని జగదీశ్వర్ కోరారు. కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీ ఎం విక్రమార్క, మంత్రి ప్రభాకర్, వేదిక పై ఉన్నా నేతలకు జగదీశ్వర్ సన్మానించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,%ం% ప్రభుత్వ సలహాదరు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, హార్కలా జగదీశ్వర్, తదితరులున్నారు.

### పదో తరగతి 2025 ఫలితాల్లో

## అగ్రగామి అల్ఫోర్స్




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 30 :** సంచలనాత్మక ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కు చెందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్ష ఏదైనా ఫలితం ఏదైనా అగ్రస్థానం అల్ఫోరేనని మరోసారి నిరూపించడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వార్షిక ప్రణాళిక ప్రారంభంలోనే పలు సూచనలను ఇవ్వడం జరుగుతుందని ఆ సూచనలను కఠినంగా అమలుపరిచి విద్యార్థుల్లో విజయ రహస్యాన్ని పెంపొందిస్తామని వారు తెలిపారు. ఈ క్రమంలో ఈరోజు విడుదల చేసిన యస్.యస్.సి ఫలితాలలో పాఠశాలలకు -2లో

### నాణ్యత ప్రమాణాలకు లోబడి

## ధాన్యం కొనుగోళ్లు చేయాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 30 :** నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యం కొనుగోళ్లు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఏలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం మ్యాచింగ్ చేయాలని, నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యం కొనుగోళ్లు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు రైస్మిల్లులకు తరలించాలని, ట్యాబ్ డేటా ఏంట్రీ నమోదు, లారీ లోడు ఎప్పటికప్పుడు తప్పనిసరిగా డాటా ఏంట్రీ చేయాలన్నారు. జగిత్యాల ఆర్డివో మధుసూదన్, తహసీల్దార్ రమేష్, అధికారులు పాల్గొన్నారు. -2లో




## రెవెన్యూ అంతా

# అవినీతిమయం





- పైసలు లేనిదే... పని కాదు
- ముడుపులు అందిస్తేనే చకచక పనులు
- ప్రైవేట్ వ్యక్తులతో వసూళ్లు దళారులు, పైరవీకారులను కలిశాకే పనులు అవుతున్న వైనం
- ఏదో రకంగా కొర్రీలు పెట్టి పనులు ఆపేస్తున్నారని ఆరోపణలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 30 :** ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతుంది. జిల్లాలోని పలు తహసీల్ కార్యాలయాల్లో ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకొని మరీ రెవెన్యూ అధికారులు దందాలు నడిపిస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు. జిల్లాలోని పలు మండల కేంద్రాల్లో అక్కడి కంప్యూటర్ ఆపరేటర్లు కీలకంగా మారారు. సామాన్యులను పీడించుకతింటున్నారని విమర్శలున్నాయి. సామాన్యులు, రైతులు తహసీల్ కార్యాలయాలకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. దళారులను, పైరవీకారులను కలిశాకే తహసీల్ కార్యాలయాల్లోకి అడుగుపెట్టాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పనికో రేటు నిర్ణయించి దళారులు చెప్పిన విధంగా ఇస్తేనే పనులు సాఫీగా జరుగుతున్నాయి. లేదంటే రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిందే..

**మారని రెవెన్యూ శాఖ....**

ప్రభుత్వాలు మారుతున్న, రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు, ఉద్యోగుల తీరు మాత్రం మారడం లేదని, జిల్లాలోని రెవెన్యూ శాఖలో అవినీతి రోజు రోజుకు పెరుగుతుందనే విమర్శలు వస్తున్నాయి. జిల్లా స్థాయి అధికారులు, ఆర్డివోలు కఠినంగా వ్యవహరిస్తున్న, ప్రక్షాళన చర్యలు చేపడుతున్న తహసీల్ కార్యాలయాల్లో మాత్రం తీరు మారడం లేదనే ఆరోపణలున్నాయి. జిల్లా కేంద్రమైన జగిత్యాలలోని జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, కోరుట్ల, మెట్ పల్లి తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రతి పనికి ఓ రేటును ఫిక్స్ చేసి ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. జిల్లా కేంద్రమైన జగిత్యాలలోని జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్ మండలాల్లోని తహసీల్ కార్యాలయాల్లో ప్రజలు నేరుగా వెళితే ఏలాంటి పనులు కావడం లేదని పలువురు పేర్కొంటున్నారు. జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ కార్యాలయాల్లో, జిల్లాలోని మిగితా తహసీల్దార్ కార్యాలయాల కంటే పెద్దగా ఉండటం, నిత్యం పనులకు వచ్చే ప్రజల రద్దీ అధికంగా ఉండటంతో వివిధ పనుల కోసం ఈ

-మిగతా 2లో

## పైపు లైన్ పనులు పరిశీలించిన షాకీర్..



చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 30 : పట్టణంలోని వైయస్సార్ అర్బన్ కాలనీలో అమృత్ 2 పథకం కింద కోటి ఐదు లక్షల రూపాయల తో చేపట్టిన మంచినీటి పైపు లైన్ ఏర్పాటు పనులు బుధవారం ప్రారంభం కాగా ఆ పనులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్దికి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గత పది సంవత్సరాలుగా పట్టణంలోని వైయస్సార్ కాలని ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు ఉన్నాయని. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ కాలానికి త్రాగు నీరు అందించేందుకు పైపు లైన్ నిర్మాణం చేపట్టాలని ఎన్నిసార్లు వినతి పత్రం అందజేసిన పట్టించుకోలేదని. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు సమస్యను తెలియజేయడంతో ప్రభుత్వం నుండి అమృత్ 2 పథకం కింద ఒక కోటి ఐదు లక్షలు మంజూరు చేయించి పైపు లైన్ ఏర్పాటు కు కృషి చేశాడని. కాలనీవాసుల దాహార్తిని తీర్చేందుకు కృషిచేసిన మంత్రి శ్రీధర్ బాబుకు షాకీర్ సిద్దికి కృతజ్ఞతలు తెలిపారు.

## 96.89 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత

### -జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) , ఏప్రిల్- 30: బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన 96.89 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.10వ తరగతి లో మొత్తం 7 వేల 387 మంది విద్యార్థులు పెద్దపల్లి జిల్లాలో హాజరు కాగా 7 వేల 157 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, 108 పాఠశాలల్లో 100 శాతం పాస్ పర్సంటేజ్ నమోదయిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పుష్కర మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయండి

### భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలి.

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు.



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (కాలేశ్వరం) ఏప్రిల్ 30.: పుష్కర మహోత్సవాలను దృష్టిలో పెట్టుకొని అన్ని ఏర్పాట్లు సమయానుకూలంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆయన కాలేశ్వరంలో వివిఐపి ఘాట్, గోదావరి ఘాట్, 100 గదుల సత్రం మరియు వైద్యశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గోదావరిలో వ్యర్థాలు తొలగించి పరిశుభ్రం చేయాలని సూచించారు. సమయం చాలా తక్కువగా ఉందని, ఆశించిన స్థాయిలో ఇప్పటి వరకు పనులు జరగలేదని అధికారులు గుర్తించి నిర్దిష్ట కార్యాచరణతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన సదుపాయాలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున, అన్ని విభాగాలు అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. పనులు వేగవంతం చేసేందుకు కూలీలను పెంచాలని సూచించారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు.ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, దేవాదాయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అంతా అవినీతి మయం

డిటిలు,కార్యాలయాల్లోని సిబ్బంది సక్రమంగా వ్యవహరించడం లేదని విమర్శలున్నాయి. జగిత్యాలలోని ఈ తహసీల్ కార్యాలయాల్లో ద్వితీయ శ్రేణి అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది పలువురు ఏజెంట్లను పెట్టుకొని వారి ద్వారా వచ్చే పనులు మాత్రమే చేస్తున్నారని, ప్రతి పనికి ఇంతా అని ఫిక్స్ చేసి మరీ ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారని తెలుస్తుంది. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మొదలు కాని, నలా కన్వర్షన్, కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రాలు, ఈడబ్ల్యుఎస్, ఇతర సర్టిఫికేట్లు, కొత్త రేషన్కార్డుల జారీ, రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు.తొలగింపు వంటి సర్వీసుల కోసం వచ్చే వారిని డబ్బులు ఇవ్వనిదే ఏలాంటి ఫైల్స్ కదలించడం లేదని ఆరోపణలున్నాయి. ప్రధానంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలని అనేక మార్పులు చేస్తున్న జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల తహసీల్దార్ కార్యాలయాల్లో మాత్రం స్లాట్ బుకింగ్ చేసుకొని వ్యవహారం చక్కదిద్దుకోకపోతే మాత్రం కార్యాలయాల్లో ముప్పుతిప్పలు పెడుతున్నారని ఆరోపణలున్నాయి. స్లాట్ బుకింగ్ తర్వాత వేరుగా భూమి విస్తీర్ణం బట్టి కార్యాలయాల్లో ముట్టజెప్పనిదే ఏ పని జరగదని, ఏవారైనా అప్పజెప్పకపోతే చుట్టు ప్రక్కల వారితో అభ్యంతరాలు లేదా, కుటుంబసభ్యుల అభ్యంతరాల సాకుతో నోటీసులు పేరుతో దండుకుంటున్నారని ఆరోపణలున్నాయి. జిల్లా కేంద్రం కావడం, జిల్లా కేంద్రానికి అనుకొని ఉన్న గ్రామాలు ఉండడంతో భూములు ధరలు అధికంగా ఉండడంతో నాలా కన్వర్షన్ కోసం లక్ష రూపాయాల నుండి రెండు లక్షల వరకు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని విమర్శలున్నాయి. కుటుంబసభ్యుల సర్టిఫికేట్లు, ఈడబ్ల్యుఎస్, ఆదాయ, కుల, నివాస ధృవీకరణ పత్రాలు, ఇతర ధృవీకరణ పత్రాల జారీ కోసం డబ్బులు ఇవ్వనిదే ధృవపత్రాలు జారీ కావడం లేదని పలువురు పేర్కొంటున్నారు. దరఖాస్తుదారులు నేరుగా ఈ సేవలు పొందే అవకాశాలు ఉన్న మధ్య దళారులు, పలువురు మాజీ కౌన్సిలర్లు ద్వారా ఈ వ్యవహారం నడుతుపుతున్నట్లు తెల్సింది. కార్యాలయాల్లో ఇటీవలే రేషన్కార్డుల్లో పేర్ల తొలగింపు, నమోదు. కొత్త రేషన్ కార్డుల జారీలో కూడా రూ.500 నుండి 1000 వరకు వసూలు చేస్తున్నట్లు విమర్శలున్నాయి. నిత్యం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాల్లో మధ్య దళారుల ద్వారానే ఉద్యోగులు వ్యవహారాలు నడుపుతున్నట్లు సామాన్యులు గోడు వెల్లబోసుకుంటున్నారు. జిల్లా రెవెన్యూ యంత్రాంగం జిల్లా కేంద్రంలోని అర్బన్, రూరల్ తహసీల్దార్ కార్యాలయాలను ప్రక్షాళన చేయాలని పలువురు కోరుతున్నారు.

**పైసలు లేని పని కాదు..**

ఏ పని కావాలన్న పైరవీకారులు చెప్పాలి. పైసలు లేనిదే పని కాదు. చిన్నస్థాయి ఉద్యోగి నుండి అధికారులు వరకు అంత వసూళ్లే. జిల్లాలోని తహసీల్ కార్యాలయాల్లో ప్రైవేట్ వ్యక్తులదే పెత్తనం. ఆఫీసుకు సంబంధం లేని వారిని ఏర్పాటు చేసుకొని మామూళ్లు తీసుకొని వారికి కావాల్సిన ఫైళ్లను చక్కదిద్దుతున్నారు. ప్రతి చిన్న విషయానికి కార్యాలయాల చుట్టు తిప్పుకుంటున్నారు. ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి ఫైళ్లను లబ్దిదారులు తహసీల్ కార్యాలయాల్లో అందించిన తర్వాత కూడా వాటిని క్లియర్ చేయకుండా నెలల తరబడి కార్యాలయాల్లోనే ఉంచి ఏదో కొర్రీ పెడుతున్నారని, ఫైల్లో పెట్టే ఒరిజినల్ వివాహ ఆహ్వాన పత్రికపై కూడా గెజిటెడ్ సంతకం ఉండాలని కొర్రీలు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. స్లాట్ బుక్ చేసే కూడా డబ్బులు తీసుకొనిది రిజిస్ట్రేషన్ చేయడం లేదన్న ఆరోపణలున్నాయి. ల్యాండ్ కన్వర్షన్ కావాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు చెల్లించినప్పటికీ అదనంగా లక్ష ల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. భూముల రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి స్లాట్ బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత భూమి విలువను బట్టి తహసీల్ కార్యాలయాల్లోని బ్రోకర్లు ముక్కుపిండి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారు.

## పదో తరగతి 2025 ఫలితాల్లో అగ్రగామి అల్ఫోర్స్




మొదటి పేజీ తరువాయి...చెందినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులతో ఘన విజయం సాధించారని తెలుపుతూ బి. సాత్విక్ 589, ఎ. విష్ణుప్రియ, కె.శివరాణి, 588, కె. ఐశ్వర్య 587, యన్.సాత్విక్, ఎ. అన్విత్ 586,వి. అక్షర, జి. సహస్ర, సిహెచ్ ఆశ్రయ, టి. చరన్కుమార్ వి. అక్షర 585, టి. అక్షర, జి.శ్రీమేధా, వి.శివచరణ్, పి. గణేశ్, యన్. మధుశాలిని, కె. వినయ్ 584, ఎన్.నేహా, టి. నిత్య, జి. అఖిలా రెడ్డి, కె. ప్రణయ్, పి.అఖిల్ రావు 583, జి.సహజ 582, డి. విశ్వతేజ, కె. శోభన, కె.ఆలియా, యం.హర్షి, జి. ఐశ్వర్య, టి. కిషోర్ 581, యం. శృతకీర్తి, యం.డి. ముఖీత్, ఆర్. హౌనిమా, కె.సహస్ర రెడ్డి, వి. బృహతి, ఎ.రంజిత్ రెడ్డి, కె. సుకృతి 580 మరియు తదితర విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఘనవిజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు.1140 విద్యార్థులకు గాను 861 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారని 35 మంది విద్యార్థులు 580 మార్కులకు పైగా, 110 మంది విద్యార్థులు 570 మార్కులకు పైగా మరియు 341 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారని చెప్పారు.రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు గాను విద్యార్థులను, అల్ఫోర్స్ విద్యా సంస్థలను అగ్రభాగాన నిలిపినందుకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ పుష్పగుచ్చాలతో పాటు స్కోర్సు కార్డ్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది. తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఫలితాలపై ఒత్తిడికి లోనవద్దు



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల సందర్భంగా విద్యార్థులు తమ ఫలితాలపై ఒత్తిడికి లోనవకుండా ఉండాలని, ఆత్మహత్య వంటి తీవ్ర నిర్ణయాలను తీసుకోవద్దని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తక్కువ మార్కులు వచ్చాయని నిరాశ చెంది ఏదైనా అఘాయిత్యం చేసుకుంటే అలాంటి తరహా నిర్ణయాలు తల్లిదండ్రులు, సమాజం, విద్యారంగాన్ని చింతించే విధంగా మార్చేస్తాయన్నారు. పరీక్షలలో మార్కులు జీవితానికి తుది నిర్ణయం కావని పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తే జీవితంలో ఓడినట్టు కాదని మార్కులు కేవలం కొలమానం మాత్రమేనని జీవితం మరెన్నో అవకాశాలతో నిండిఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ సందర్భంలో పిల్లలకు మానసికంగా ధైర్యం కల్పించే విదంగా తోడుగా ఉండాలని, వాళ్లను ప్రోత్సహించాలని, విఫలతల్ని అంగీకరించి దాన్ని మించిన విజయాల వైపు దారి చూపాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



రామగిరి మండలం సెంటనరీ కాలనీ అంగడి బజార్ లో ప్రతి బుధవారం రోజున చిరువర్తకులకు మరియు ప్రజలకు శ్రీ సత్యసాయి సేవా సమితి 8ఇంక్లైన్ లైన్ కాలనీ వారి ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎస్ ఎం ఎస్ ప్లాంట్ ఆఫీసర్ నూక రమేష్ సహకారంతో ప్రస్తుత ఉన్న ఎండ తీవ్రతల వల్ల వర్తకులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తమ వంతుగా సహాయ పడాలనే ఉద్దేశంతో విజయవంతంగా రెండవ వారం మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి హాజరై మాట్లాడుతూ భగభగ మండుతున్న ఎండలలో కాసింది మంచినీళ్లు పడితే ప్రాణం కాస్త కుదుటపడుతుంది అలాంటిది మజ్జిగ తాగితే మరింత ఉపశమనం ప్రజలు వర్తకులు జాగ్రత్తగా తీసుకోవాలని తెలిపారు. రద్దీ ఎక్కువ ఉన్నచోట వేసకాలం మొత్తం ప్రతి బుధవారం మజ్జిగ పంపిణీ తలపెట్టిన శ్రీ సత్యసాయి సేవ్ సమితి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి మరియు సత్య సాయి సేవ సమితి సభ్యులు రాజం, సమ్మయ్య, సంతోష్ పాల్గొన్నారు.

# గోదావరి పుష్కర ఘాటు వద్ద స్వచ్ఛ పరిశుభ్రత

### -పనులు పరిశీలించిన ఇబ్రహింపట్నం ఎంపిడిఓ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండి గ్రామంలోని గోదావరి నది పుష్కర ఘాటు వద్ద బుధవారం స్వచ్ఛ పరిశుభ్రత క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ను నిర్వహించారు. మెట్ల మీద ఉన్నటువంటి చెత్తాచెదారం బట్టలు ప్లాస్టిక్ మెట్ల మీద ఉన్నటువంటి మట్టి పూర్తిగా తొలగించారు. ఇక ముందు కూడా పరిశుభ్రంగా ఉంచడానికి అన్ని విధాల ప్రయత్నాలు చేస్తున్నామని, భక్తుల సౌకర్యాల కొరకు అక్కడ అందుబాటులో ఉండి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అలయ కమిటీ చైర్మన్ నాచుపల్లి రాజ్ కుమార్ అన్నారు. పనులను ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సాంబరి చంద్రశేఖర్ పరిశీలించి పరిసారలను ఎప్పటికప్పుడు శుభ్రం గా ఉంచుకోవలన్నారు. నుతనంగా ఎర్పాటు అయిన కమిటీ కీ శుభాకాంక్షలు తెలిపారు. స్వచ్ఛ పరిశుభ్రత కార్యక్రమంలో గ్రామస్తులు ముందు కు వచ్చి శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అదికారి శివకేశవులు, కమిటీ సభ్యులు గుజ్జుల శ్రీనివాస్, గన్నారం భాగ్యలక్ష్మి, చెరుకూరి నడిపి రాజన్న, సెర గంగాధర్, మాజీ సర్పంచులు లక్కిడి నర్సవ్వ, దాసరి చిన్న రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# కన్నవారిని విస్మరిస్తే కఠిన చర్యలు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 30 :** ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ వయో వృద్ధులైన కన్నవారిని విస్మరిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ మెట్‌పల్లి డివిజన్‌శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన గోడ పోస్టర్లను,కరపత్రాలను ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధుల సంరక్షణకు సీనియర్ సిటీజేన్స్ యాక్టు-2007 రూల్స్ 2011 లోని అంశాలను ప్రజలకు అవగాహన కల్పించడానికి సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ గోడ పోస్టర్లను,కరపత్రాలను రూపొందించిన జిల్లా అధ్యక్షుడు హరిఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు అందిస్తున్న సేవలను అభినందించారు. మెట్ పల్లి డివిజన్,మండలాల్లోఅన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో,గ్రామ పంచాయతీల్లో చట్టానికి సంబంధించిన పోస్టర్లు అంటించడం,కరపత్రాలు పంచడం, ఫ్లెక్సీలతో అందరికీ అవగా హన కలుగుతుందన్నారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు సూచనలతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టాస్కా ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను ఆర్డీవోకు వివరిం చారు.మెట్‌పల్లి డివిజన్ లో వృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తున్న ఆర్డీవో కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జెల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్, కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షుడు మద్దెలపల్లి స్వామి,టీఎన్జీఓ జిల్లా సహాయ అధ్యక్షుడు ఎం.డి. మహమూద్, మెట్ పల్లి డివిజన్లోని మెట్ పల్లి,ఇబ్రహీం పట్నం,మల్లాపూర్ మండలాల సీని యర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 30 :** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరిఆశోక్ కుమార్ హెచ్చరించారు. బుధవారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ముద్రించిన వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం అవగాహన వాల్ పోస్టర్లను,కరపత్రాలను ,స్టిక్కర్లను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలు చట్టంలో ఉందన్నారు. చట్టం లోని ముఖ్య అంశాలను వాల్ పోస్టర్లు,కరపత్రాల ద్వారా ప్రచారం చేస్తున్న కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం కార్యవర్గాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,,కోశాధికారి ఎన్ లక్ష్మీ నారాయణ, అసోసి యేట్ అధ్యక్షుడు రాజేశ్వర్, గౌరవ సలహాదారు గుంటుక సాంబమూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, డిండిగాల విఠల్,తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛంద పదవి విరమణ

# పొందిన ఏఎస్ఐకి వీడ్కోలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 30 :** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని స్వచంద పదవీ విరమణ పొందుతున్న ఏఎస్ఐ రామ్మూర్తిని బుధవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువా, పులమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన వారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిచారు. అనంతరం పదవి విరమణ పొందిన ఏఎస్ఐ రామ్మూర్తిని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, ఆర్ఎస్ఐ రమేష్, కుటుంబ సబ్యులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి




**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 30 :** కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ముస్లిం పర్సనల్ లా బోర్డు మహిళ విభాగం హైదరాబాద్ సభ్యురాలు జలీసా సుల్తానా యాస్మిన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రూబీ ఫంక్షన్ హాల్ లో జాయింట్ యాక్షన్ కమిటీ ముస్లిం పర్సనల్ లా బోర్డు జగిత్యాల ఆధ్వర్యంలో వక్ఫ్ సవరణ బిల్లుతో జరిగే నష్టాలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, మతస్వేచ్ఛ హక్కుల పరిరక్షణ పై కోరుతూ మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా జలీసా సుల్తానా యాస్మిన్,నాసేరా ఖానం, డా.ఖుద్దుసా సుల్తానాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ సవరణ బిల్లు ముస్లింల రాజ్యాంగ హక్కులను హరించే విధంగా ఉందని, ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచనల మేరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకునేంత వరకు తమ నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింలకు నష్టం జరుగుతుందని, మహిళలు కూడా పురుషులతో సమానంగా వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## మహదేవుని ఆలయ ధ్వజస్తంభ నిర్మాణం కోసం విరాళం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో అతిపురతన మహదేవుని శివలయం పున ప్రతిష్ట మహెూత్సవం లో భాగంగా నుతనం గా ఎర్పాటు చేస్తున్న ధ్వజస్థంబ ఎర్పాటు కు గుడ్ల విజయ్ కుమార్- అనుష దంపతులు బుధవారం రుపాయలు 76 వేల విరాళం ను గుడ్ల శంకర్-శారధల చేతుల మీదుగా అలయాల అభివృద్ధి కమిటీ కి అందచేశారు. ఈకార్యక్రమంలో అలయకమిటీ అధ్యక్షుడు బర్మ మల్లయ్య, ఉపాధ్యక్షునికోటగిరి శ్రీనివాస్, కోశాధికారి గుడ్ల శ్రీధర్, రైటర్ కత్రోజి సాయికృష్ణ,కమిటీ సభ్యులు రాధరపు దేవదాస్,ఆరె వినయ్, తోపారపు ప్రభాకర్, రౌతు నర్సయ్య, సున్నం భూమన్న, దోనికెన గంగన్న, దాసరి రాజు, రాసమల్ల లక్ష్మిరాజం, పాతర్ల రెడ్డి, సుంకిసాల ధర్మగౌడ్, మగ్గిడి గంగారాం, బుక్య దత్తాద్రి,బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో 99.05 ఉత్తీర్ణత



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని పాఠశాల లలో 317 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 314 మంది ఉత్తీర్ణులు అయ్యారని ఇబ్రహింపట్నం ఎంఇఓ బండారి మదు బుధవారం తెలిపారు. ఇబ్రహింపట్నం మండలం లో 99. 05 % మంది ఉత్తిర్ణత సాదించారని మొత్తం 9 పాఠశాల కు గాను 7 పాఠశాలలు 100% శాతం ఉత్తీర్ణత ను సాధించాయన్నారు. మండల టాపర్ గా మౌడల్ స్కూల్ కు చెందిన ఎ.అమూల్య 561 మార్కెల తో ఉత్తీర్ణులు అయ్యారని ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్సెస్సి ఫలితాల్లో జగిత్యాల జిల్లా 98.20 శాతం ఉత్తీర్ణత

## -ప్రతిభ చాటిన "స్లేట్ హైస్కూల్", నూక పెల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు






**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 30 :**పదవ తరగతి ఫలితాల్లో జగిత్యాల జిల్లా 98.20 శాతం విద్యార్థులు ఉత్తిర్ణిత సాధించి రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ, ప్రయివేట్, మాడల్ స్కూళ్ళల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు.జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని నూకపల్లి ఆదర్శ పాఠశాలలో బుధవారం ప్రకటించిన పదవ తరగతి 2025 ఫలితాలలో వై. శివప్రియ 579, సిహెచ్.నిక్షిత 560 అత్యుత్తమ మార్కులను సాధించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు 76 గాను 75 మంది ఉత్తీర్ణత సాధించారు.ఇట్టి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ జి. ఆదిత్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.అలాగే జగిత్యాల అర్బన్ పరిధిలోని మిషన్ కాంపౌండ్ లో ని స్లేట్ హైస్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తిరనులయ్యారు.అంతే కాకుండా పదవ తరగతి ఫలితాల్లో అత్యద్భుత మార్కులు సాధించారు.కరుణ శ్రీ 551, మనస్విని 550, అఖిల 547, రిషిక 544, మధుప్రియ 524, అక్షర 500 మార్కులతో ప్రతిభ చాటారు పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు స్వప్న వెల్లడించారు. విద్యార్థుల ఫలితాల పట్ల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి డైరెక్టర్ తిరుపతిరెడ్డి,రాజ్యలక్ష్మి, ఇంచార్జి మల్లికార్జున్, ఉపాధ్యాయ బృందం మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు సూర్య గ్లోబల్, మానస, జ్యోతి, ఆల్ఫోర్స్, గీతా,గౌతమ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.బుగ్గారం మండలంలోని 7 ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం, బుగ్గారంలోని శ్రీ గ్లోబల్ స్కూల్లో వంద శాతం విద్యార్తులు పాసయ్యారని ప్రిన్సిపాల్ నక్క రాజు తెలిపారు.రాష్ట్ర స్థాయిలో జగిత్యాల జిల్లా నాలుగవ స్థానంలో నిలువడం పట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టీచర్లు జిల్లా విద్యాధికారి రాము ను అభినందించారు.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## -సిఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి




**చురకలు విలేఖరి, హైదరాబాద్, ఏప్రిల్ 30 :** తెలంగాణ రాష్ట్రంలో మూసివేసిన నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పాలకుల తప్పుడు విధానాల కారణంగా పదేళ్ళ క్రితం బోధన్ (నిజామాబాద్ జిల్లా), ముత్యంపేట(జగిత్యాల జిల్లా), ముంభోజిపల్లి (మెదక్ జిల్లా) లలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీలను మూసివేసిన కారణంగా చెరుకు రైతులతో పాటు షుగర్ ఫ్యాక్టరీలపై ఆధారపడ్డ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటన లో ఆరోపించారు.మూసివేసిన వ్యవసాయ ఆధారిత పరిశ్రమలైన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధ రించాలని కోరుతూ ధర్నాలు, రాస్తా రోకోలు, పాదయాత్ర, అసెంబ్లీ ముట్టడి వంటి ఆందోళన కార్యక్రమాలను రైతులు చేపట్టినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు.గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్ గా, రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ కో-చైర్మన్ గా, సభ్యులుగా మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ లను సభ్యులుగా నియమిస్తూ నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీని నియమించిందనీ, ఈమేరకు కమిటీ నిజాం షుగర్ ఫ్యాక్టరీలను సందర్శించగా చెరుకు రైతులు, కార్మికుల నుంచి అభిప్రాయాలు, సలహాలను స్వీకరించి సమగ్ర నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిందనీ పేర్కొన్నారు. ఈమేరకు షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ సిఫార్సుల కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు బడ్జెట్ లో రూ. 175 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడంతో చెరుకు రైతుల్లో ఆనందోత్సహాలను కలిగించిందన్నారు. షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తే చెరుకు పంటను సాగు చేసే రైతులకు గిట్టుబాటు కావడంతో పాటు రవాణా భారం తగ్గి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకొని ఇచ్చిన వాగ్దానం మేరకు నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు .

# టెన్త్ ఫలితాల్లో లిటిల్ జీనియస్ జోరు









**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 30 :** పదవ తరగతి ఫలితాల్లో కోరుట్ల పట్టణంలోని లిటిల్‌జీనియస్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని సూరినేని ఇందు 588 మార్కులు సాధించి కోరుట్ల పట్టణంలో ప్రథమ స్థానం, రాష్ట్ర స్థాయిలో ఆరవ ర్యాంకు సాధించడం విశేషం. సూరినేని ఇందుతో పాటు, పాఠశాలలోని ఇతర విద్యార్థులు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఫరాజ్ అహ్మద్ సిద్ధికి 571, దొంతుల మాల్య వర్షిత 569, మదిహా సయీద్ 564, ముక్కెర అక్షయ 558, జోనా ఫలక్ 553, జవాయి సాహితి 550 మార్కులు సాధించారు. లిటిల్ జీనియస్ హై స్కూల్ నుండి 90 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై,90 మంది ఉత్తీర్ణత సాధించడం ద్వారా 100 శాతం ఫలి తాలు నమోదు చేశారు.ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను దీనికి కారకులైన ఉపాధ్యాయులను వీరిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను పాఠశాల కరెస్పాండంట్ బండి మహాదేవ్, హై స్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, డైరెక్టర్ కొత్త రాజు, అకాడమిక్ అడ్వైసర్ కటుకం శంకర్ అభినందిం చారు.ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద, ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ కటుకం సంధ్య రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తండ్రిని పరామర్శించిన జువ్వడి కృష్ణరావు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్ర లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి తండ్రి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు శ్రీకాంత్ రెడ్డి తండ్రి ని పరామర్శించారు. ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు ఇక్కడ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మెట్ పల్లి పటణ అధ్యక్షుడు జెట్టి లింగం ,జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవా అధ్యక్షుడు నాయిని సురేష్, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఏలాల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ దశరథం, గడ్డం శంకర్ రెడ్డి, భూమేష్ ,తిరుపతి గంగాధర్,వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఇబ్రహీంపట్నం,గోదుర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల యందు మే రెండవ తేదీ నుండి వేసవి శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్నట్లు ఇబ్రహింపట్నం ఎంఇఓ బండారి మదు బుధవారం తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో మోడల్ పాఠశాల మరియు కేజీబీవీ పాఠశాలలో 6 నుండి 9వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు అందరికి యోగ, స్పోర్ట్స్, స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ మ్యాథమెటిక్స్, బేసిక్ సైన్స్ మరియు సోషల్ సైన్స్ లో శిక్షణ నిర్వహించడం జరుగుతుందని కావున విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఇట్టి వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగము చేసుకునే విధంగా విద్యార్థిని విద్యార్థులు అందరిని ఉదయము 7 నుండి 10 గంటలకు వరకు జరుగు వేసవి శిక్షణ కార్యక్రమానికి పంపించగలరన్నరు.

# నూతన సిఎస్‌కు ఎమ్మెల్యే అభినందనలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 30 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన రామకృష్ణారావును జగిత్యాల ఎమ్మెల్యే డా.ఎం.సంజయ్ కుమార్ అభినందించారు. బుధవారం హైదరాబాద్ లోని సీ ఎస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా రామకృష్ణారావును ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదోతరగతి ఫలితాల్లో మల్లాపూర్ టాప్

**చురకలు విలేకరి, మల్లాపూర్, ఏప్రిల్ 30 :** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో మల్లాపూర్ మండలం టాప్ లో నిలిచింది. మండలంలోని 15 జిల్లా పరిషత్, మోడల్ స్కూల్, కెజీబీవీ పాఠశాలలో 423 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 420 మంది విద్యార్థులు పాసై 99.29శాతం ఉత్తీర్ణత సాధించారు. టీజీఎంఎస్ మల్లాపూర్ లో 564 మార్కులతో మండలంలో కె. కీర్తన, డి. మధురిమలు నిలిచారు. వీవీరావుపేట విద్యార్ధిలు ఓ.సంజన, ఎన్. మణికంఠ 560, 558 మార్కులు సాధించగా జెడ్పీహెచ్ఎస్ రాఘవపేటలో పి.సంతోష్ 551 మార్కులతో టాపర్ గా నిలిచారు. వీరిని మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. మల్లాపూర్, ముత్యంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, టీజీఎంఎస్ మల్లాపూర్ పాఠశాలలో ఒక్కొక్క విద్యార్ధి ఫెయిల్ అయినట్లు ఎంఈవో వివరించారు.

# ఆసక్తికర అభ్యసన కోసం..బొమ్మలతో బోధన

**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 30 :** తరగతి గదిలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు ఆసక్తికర అభ్యసన కోసం బొమ్మలతో బోధన మంచి ఫలితాన్ని ఇస్తాయని వివేకవర్ధిని కరస్పాండెంట్ కైరం సత్యం అన్నారు. బుధవారం వివేకవర్ధిని పాఠశాల ప్రీ-స్కూల్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయలకు పప్పెట్ (బొమ్మల) తయారీపై రెండు రోజుల సృజనాత్మక శిక్షణా శిబిరం ప్రముఖ శిక్షకుడు దొంతి సతీష్ చే నిర్వహించారు. శిబిరం ప్రధాన



లక్ష్యం,చిన్న పిల్లల విద్యను మరింత ఆసక్తికరంగా చేయడంలో ఉపాధ్యాయులకు పప్పెట్ల వినియోగం పై అవగాహన కల్పించారు. వివిధ రకాల పప్పెట్ల తయారీ పద్ధతులను చూపించడంతో పాటు, తరగతిలో కథలు చెప్పడంలో వాటిని ఎలా వినియోగించాలో ప్రత్యక్షంగా వివరించారు. బోధనలో సులభ పద్ధతులను,మెలకువలను వివరించిన ప్రముఖ శిక్షకుడు దొంతి సతీష్ వివేకవర్ధిని హైస్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుందారపు శ్రీనివాస్, ఉడుత ఉపేందర్, మహేష్, రాజేశం, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం నిర్ణయం కాంగ్రెస్ విజయం

**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 30 :** దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన కులగన నూటికి నూరు శాతం ప్రజామోదం పొందింది అనడానికి నిదర్శనమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో బుధవారం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయం



తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఘన విజయమని, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీగతంలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర నిర్వహించిన సందర్భంగా దేశంలో ఉన్న పరిస్థితులు దేశ ప్రజలందరికీ సమాన హక్కులు అవకాశాలు కల్పించాలంటే దేశంలో కుల గణన చేయాలని ఆనాడు నిర్ణయం తీసుకున్న దానికి అనుగుణంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కులగణన చేపట్టిందని, నేడు దేశవ్యాప్తంగా కులగనణ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుం దంటే ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దూరదృష్టితో చెప్పింది నేడు అక్షర సత్యమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా ఒప్పుకుని రానున్న జనాభా లెక్కల సందర్భంగా కుల గణన అమలుకు సిద్ధం అయిందని జువ్వడి కృష్ణారావు అన్నారు.

# పవర్ లిఫ్ట్ క్రీడాకారిణిలకు ఆర్థిక సహాయం

**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 30 :** గత కొన్ని సంవత్సరాలుగా పవర్ లిఫ్టింగ్ విభాగంలో రాణిస్తూ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించినప్పటికీ, పోటీల్లో పాల్గొనడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఇరువురు పేద విద్యార్థినిలకు ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.16 లక్షలు సాయం అందించారు. ధర్మపురి పట్టణానికి చెందిన శ్యామ్‌రావ్‌ఐశ్వర్య , నక్కలపేట్ గ్రామానికి చెందిన భూక్య శ్రావణి లు పవర్ లిఫ్టింగ్ విభాగంలో రాణిస్తూ మే 5న ఉత్తరాఖండ్‌లో నిర్వహించే ఏషి



యన్ ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొనడానికి అర్హత సాధించారు. పోటీల్లో పాల్గొనడాని ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి ఏప్రిల్ 4న ఫేస్ బుక్ లో పోస్ట్ చేశాడు. ఎన్నారైలు స్పందించి శ్రావణి తండ్రి బ్యాంక్ ఖాతాకు రూ. 1.16 లక్షలు విరాళాలు అందించారు. స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి చేతుల మీదుగా స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఉదయ్ కుమార్ తో కలిసి శ్రావణికి రూ. 66 వేలు ఐశ్వర్యకు రూ. 50 వేలను పంపిణీ చేయించాడు. ఈ సందర్భంగా రమేష్ తో పాటు సాయం అందించిన అందించిన దాతలను సీఐ రాంనర్సింహారెడ్డి అభినందించారు.

# పదవ తరగతి ఫలితాల్లో మానేరు విద్యార్థుల విజయకేతనం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 30 :** పదవతరగతి వార్షిక ఫలితాల్లో కరీంనగర్, జగిత్యాలలోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్వితీయ మార్కులను కైవసం చేసుకొని విజయకేతనం ఎగురువేసినట్లు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించి సత్తా చాటినట్లు పేర్కొన్నారు. విద్యాసంస్థలకు చెందిన జి లాస్య ప్రియ 576 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిందన్నారు. ఎస్ బీ విష్ణుశ్రీ 575 మార్కులు, జి ప్రజ్ఞ 574 మార్కులు, డి మహిత, ఆర్ నందితలు 566 మార్కులు, ఎ విక్రమ్ రాజ్ 563 మార్కులు, పి పవన్ తేజ్



562 మార్కులు, డి స్వరిత్ రాజ్ 560 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా 46 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించినట్లు పేర్కొన్నారు. మొత్తం 105 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా తెలుగులో ఏ1 గ్రేడ్‌ను 28 మంది, హిందీలో 25 మంది, ఇంగ్లీష్‌లో 22 మంది, గణితంలో 24 మంది, సైన్స్‌లో 16 మంది, సోషల్‌లో 17 మంది విద్యార్థులు సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం విద్యాసంస్థల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు పేర్కొన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను బుదవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మానేరు విద్యా సంస్థల విద్యార్థులు స్టేట్ లెవల్ మార్కులను కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేవలం విద్యలోనే అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సెమ్స్ ఒలంపియాడ్‌లో మానేరు విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంక్‌లను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి తో పాటు ప్రిన్సిపల్‌లు, వైస్ ప్రిన్సిపల్‌లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు అభినందించారు.

## సమ్మర్ బాక్సింగ్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం




జగిత్యాల : జగిత్యాల జిల్లా కేంద్రంలోని బాక్సింగ్ సమ్మర్ క్యాంప్ ను అసోసియేషన్ అధ్యక్షులు పాదం మహేందర్, సెక్రెటరీ గువ్వ శ్రీనివాస్ ప్రారంభించారు. బుధవారం సాయంత్రం జగిత్యాల మినీ స్టేడియంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ బాక్సింగ్ క్యాంప్‌ను ప్రారంభించారు .ఉదయం 6 గంటల నుండి ఉ. 7:30 వరకు,సా. 6 గంటల నుండి సా. 7.30 గంటల వరకు మే 1 నుండి నెలరోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సమ్మర్ క్యాంపులో పాల్గొన్న క్రీడాకారులకు ఉచితంగా బాక్సింగ్ కిట్టు ను అందజేయనున్నట్లు అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పాదం మహేందర్,సెక్రెటరీ గువ్వ శ్రీనివాస్,అసోసియేషన్ సభ్యులు అరుణ్ ,పాదం తిరుపతి,కిరణ్, కోచ్ వంశీ కృష్ణ,రాకేష్,సతీష్,క్రీడాకారులు దుగ్యాల రాఘవ్ రావు,సాకేత్,వరుణ్,త్రినేశ్,కార్తిక్,స్వరాలి, శ్రయాన్స సింహ,తన్వీ, విద్యాధిప్ ,రిషిత్,శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవాలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 30 :** మెట్ పల్లి మండల సత్తెక్కపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఆలయ కమిటీ వారు ఘనంగా నిర్వహిచారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు స్వామి అమ్మవార్లను దర్శించుకుని కళ్యాణంలో పాల్గొనగా ఆలయ వేద పండితులు జువ్వాడి కృష్ణారావుకు తీర్థ ప్రసాద వితరణ చేసి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ గ్రామ అభివృద్ధి కమిటీలు జువాడి కృష్ణారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, స్థానిక మాజీ సర్పంచ్ ఆరెళ్ళ రాజా గౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటేష్, శంకర్, నేమూరి భూమయ్య ,భూమేశ్వర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి

## జాతర మహోత్సవం



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఏప్రిల్ 30 :** మెట్ పల్లి మండల జగ్గాసాగర్ గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో 17వ వార్షికోత్సవన్నీ పురస్కరించుకొని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ జాతర కళ్యాణ మహోత్సవం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వైభవంగా పండితులు పెద్దపల్లి శ్రీనివాసాచార్యులు నిర్వహణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు సంఘం పెద్దమనుషులు బొమ్మెన రాజెంధర్,పూసల శ్రీనివాస్,పూసల రాజేష్,పూసల మహిపాల్,సంఘంసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**-ప్రభుత్వ విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ప్రారంభం**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 30 :** సమ్మర్ క్యాంపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులు వేసవి సెలవుల్లో విభిన్న రంగాల్లో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. నాలుగు వారాలపాటు జరిగే శిక్షణలో 50 మంది విద్యార్థులకు బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్, ఫోటోషాప్ స్కిల్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 25 మందికి సాయంత్రం 25 మంది విద్యార్థులకు థియరీతోపాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని విజయవంతంగా శిక్షణ పూర్తి చేయాలని అన్నారు. నేటి రోజుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఉద్యోగానికి తప్పనిసరి అని, కంప్యూటర్ శిక్షణ భవిష్యత్తులో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫోటోషాప్ సృజనాత్మక నైపుణ్యమని, డిజైనింగ్ విజువల్ కమ్యూనికేషన్ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ ఒక పేజీ చేతి వ్రాత ప్రాక్టీస్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్, ప్రాంతీయ శిక్షణ కేంద్రం మేనేజర్ రాంబాబు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కేజీబీవీ కోఆర్డినేటర్ కృపారాణి, సంతోష్ పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

**-సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



**చురకలు విలేఖరి చిగురుమామిడి ఏప్రిల్ 30 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న రైతు రుణమాఫీని రైతులందరికీ పూర్తి స్థాయిలో వర్తింప చేయాలని, రుణాలు మాఫీ చేసి రైతు సంక్షేమానికి కట్టుబడి ఉండాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కేంద్రంలోని రైతు వేదిక వద్ద రుణమాఫీ కానీ రైతులు,అలాగే వ్యవసాయ అధికారితో భేటీ అయ్యి వివరాలు సేకరించిన చాడ వెంకటరెడ్డి రుణమాఫీ పై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసిందని ,ఎన్నికల హామీని అమలుపరిచే క్రమంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందని, అనేక మంది రైతుల రుణాలు మాఫీ కాకపోవడంతో ఆందోళన, ఆవేదన చెందుతున్నారని, 60 శాతం కేంద్రం,40 శాతం రాష్ట్రం భరించాలని, అటు అసలు రుణం మాఫీ కాక,ఇటు వడ్డీ మాఫీ కాక రైతులు ఆవేదన చెందుతున్నారని,రెండు లక్షల పై బడి రుణం ఉన్న వారి అసలు మరియు మిత్తి కూడా మాఫీ కావడం లేదన్నారు. చిగురుమామిడి మండలంలో 9,588 మంది రైతులు రుణాలు తీసుకుంటే కేవలం 5864 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని, మిగతా 3,724 మంది రైతులకు రుణాలు మాఫీ కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వెంకటరెడ్డి అన్నారు. వ్యవసాయ పంటల పెట్టుబడి కోసం రైతులు బ్యాంకుల వద్ద రుణాలు తీసుకుంటారని, రైతుల వ్యవసాయ విస్తీర్ణాన్ని బట్టి బ్యాంకులో రుణాలు ఇస్తాయన్నారు. పాలకులు ఎవరైనా సరే ఎన్నికలకు ముందు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానాలు చేస్తారని, ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులందరికీ రుణమాఫీ చేసి ఆదుకుంటామని హామీ ఇచ్చిందని, ఇప్పటికే కొంతమందికి రుణాలు మాఫీ అయినప్పటికీ మెజారిటీ రైతులకు రెండు లక్షల లోపు రుణాలు మాఫీ కాలేదని, రైతులు అటు బ్యాంకుల చుట్టూ ఇటు వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని అయినప్పటికీ రుణమాఫీ కాకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారని వెంకటరెడ్డి అన్నారు. రేషన్ కార్డుల ఆధారంగా రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం చెప్పినందున ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఒక ఇంట్లో ఇద్దరు లేదా ముగ్గురు బ్యాంకుల్లో రెండు లక్షల లోపు రుణాలు తీసుకుంటే వారికి ఒకే రేషన్ కార్డు ఉండడం మూలంగా రుణమాఫీ కావడం లేదని,గ్రామాల్లో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని, రుణాలు మాఫీ కాకపోవడం మూలంగా, తిరిగి బ్యాంకుల్లో అప్పులు ఇవ్వకపోవడం మూలంగా పేద,మధ్యతరగతి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులందరికీ రుణాలు మాఫీ చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలని వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి, మాజీ మండల కార్యదర్శి తేరాల సత్యనారాయణ, రైతులు కయ్యం తిరుపతి సాధ వెంకటరెడ్డి అనుమాసుల మల్లారెడ్డి,పింగిలి రాంరెడ్డి,నందికొండ మల్లారెడ్డి,నాగెల్లి సంపత్ రెడ్డి,మోహన్ రెడ్డి,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో బంద్ ప్రశాంతం...

**-పాకిస్తాన్ చిత్రపటం దహనం చేసి రోడ్డుపై వేసి తొక్కిన యువకులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 30 :** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో హిందువులపైన ఉగ్రవాద ముకలు చేసిన హత్య ఖండనకు మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారికి నివాళి అర్పించి మతోన్మాద ఉగ్రవాదానికి నిరసనగా 30-04-25 బుధవారం రోజున ఎల్లారెడ్డి పేట మండలం వర్తక వాణిజ్యాలు హోటల్ యజమానులు స్వచ్ఛందంగా బందు నిర్వహించారు.ప్రపంచంలోని ఉగ్రవాదం అణిచివేతకు భారత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా భారత ప్రభుత్వానికి భారతీయులం అందరం మద్దతుగా ఉంటాం.కాశ్మీర్ లోని పహల్గాం కి విహారయాత్రకు వెళ్లిన వారిని మతం పేరుతో విభజించి, ఒక వర్గం వారినే లక్ష్యంగా చేసుకుని హతమార్చిన ఉగ్రవాదుల పిరికిపంద చర్యను ప్రపంచమంతా ఖండిస్తోంది.. ఇప్పటికే చిప్ప చేత పట్టుకుని ప్రపంచమంతా తిరుగుతున్న పాకిస్తాన్ ఈ దుశ్చర్యకు పాల్పడడం సిగ్గుమాలిన చర్య. ఈ ఉగ్ర దాడిలో మృతి చెందిన వారి కుటంబాలకు, ప్రగాఢ శ్రద్దాంజలి ఘటిస్తున్నాం ఈ కార్యక్రమం హిందూ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారికి సన్మానం




**చురకలు విలేకరి,జగిత్యాల, ఏప్రిల్ 30 :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జగిత్యాల జిల్లా 98.2 శాతంతో, నాలుగవ స్థానంలో నిలిచిన సందర్భంగా బుధవార జగిత్యాల జిల్లా విద్యాధికారి కె. రామును పిఆర్టియు టీ ఎస్ జగిత్యాల జిల్లా సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల ఫలితాల సాధనలో అద్భుతంగా పనిచేసిన ఉపాధ్యాయులను ప్రశంసించారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రశంసించారు.రాబోయే వచ్చే సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జగిత్యాల జిల్లాను అగ్రస్థానంలో నిలిపే విధంగా ఉపాధ్యాయులందరూ కూడా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏ వి యన్ రాజు మహేష్, తోట రాజేష్, సురేందర్, బొమ్మకంటి రవి, రాజగోపాల్, రాకేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీనివాస్, నాయకులు రాజేందర్, శంకరయ్య, కుమారస్వామి వినోద్, సురేందర్, ప్రమోద్ పాల్గొన్నారు.

## రాయికల్ ఉర్దూ మీడియం జడ్పీహెచ్ఎస్‌లో శత శాతం ఫలితాలు



**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 30 :** పదో తరగతి ఫలితాల్లో రాయికల్ ఉర్దూ మీడియం జడ్పీహెచ్ఎస్ లో శత శాతం ఫలితాలు సాధించారని ప్రధానోపాధ్యాయులు షేక్ నసీమ్ అహ్మద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన హాఫీజ ఖాతున్ 476, సుమయ్య 451, జైనబ్ 451, సఫ ఖానాం 389, అబ్దుల్ రాఫీబ్ 377 మార్కులు సాధించారని తెలిపారు. పాఠశాలకు శత శాతం ఫలితాలు రావడంలో కృషిచేసిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మహాత్మా శ్రీ బసవేశ్వర 892వ జయంతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 30 :** మహాత్మా శ్రీ బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. శ్రీ బసవేశ్వర చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డి.ఆర్.ఓ వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాలనుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో లింగాయతుల సంఘం నాయకులు, వీరశైవ మహాసభ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 30 :** మంథని నియోజకవర్గం లోని మహదేవ్పూర్ కాటారం మధ్య బొమ్మ పూర్ వద్ద రోడ్డు ప్రమాదం చూసిన వెంటనే తన కాన్వాయ్ ని ఆపి మంత్రి శ్రీధర్ బాబు క్షతగాత్రులను హాస్పిటల్కు తరలింప చేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు మహదేవ్ పూర్ నుండి కాటారం వెళ్తుండగా మార్గమధ్యలో



బొమ్మాపూర్ క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అటువైపు వెళ్తున్న మంత్రి

దుద్దిల్ల శ్రీధర్ బాబు గాయలైన వారిని గమనించి తన వాహనాన్ని ఆపి, విషయం తెలుసుకొని వెంటనే వారిని తన స్కార్పియో ప్రత్యేక వాహనంలో హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స చేయించాలని స్థానిక పోలీసులకు సూచించారు.ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని శ్రీధర్ బాబు కోరారు. ఫోన్ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 30 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో 405 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 386 మంది ఉత్తీర్ణత సాధించి 95 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని మండల విద్యాధికారి గాలిపెల్లి కృష్ణహరి తెలిపారు.మండల టాపర్గా జడ్పీహెచ్ ఎస్ ఎచ్ దుమాల విద్యార్థిని ఆర్.అర్పిత




574 మార్కులతో మండల మొదటి ర్యాంకు, జడ్పీహెచ్ఎస్ గొల్లపల్లి విద్యార్థిని పి.ప్రణవి 564 మార్కులతో రెండవ ర్యాంకు, జడ్పీహెచ్ఎస్ బొప్పాపూర్ విద్యార్థినిలు పి.రిషిక,ఆర్ శ్రీవర్షిణి 562 మార్కులతో మూడవ ర్యాంకు, జడ్పీహెచ్ఎస్ తిమ్మాపూర్ విద్యార్థిని ఎన్.నాగవర్షిణి,జడ్పీహెచ్ ఎస్. వెంకటాపూర్ విద్యార్థిని ఎస్.సురేఖ 559 మార్కులతో నాల్గవ ర్యాంకు సాధించారు.మండలంలో టాపర్లుగా అమ్మాయిలు ముందంజలో ఉండటం గమనర్హం.మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 118 మంది 50కి పైగా మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల సత్తా చూపించడం జరిగింది.500 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి జి.కృష్ణహరి అభినందించారు.

# భూ భారతి చట్టం రైతులకు చుట్టం

**-ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో లో భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్, ఆర్డీవో**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 30 :** భూ భారతి చట్టం రైతులకు చుట్టమని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సిరిసిల్ల ఆర్డిఓ రాధా భాయిలు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025పై అవగాహన సదస్సును ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాధు వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో బుధవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై మాట్లాడారు.ముందుగా ధరణి చట్టం.. భూ భారతిచట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన సదస్సులు



నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కొన్ని సంవత్సరాలుగా యాజమాన్య హక్కులు ఉన్న కని వాటిని మనం పొందలేక పోయామని పేర్కొన్నారు.గతంలో అసైన్ మెంట్ కమిటి ఉండేదని, ధరణి చట్టంతో దానిని తొలగించారని వివరించారు.ధరణి చట్టానికి సరైన ప్రణాళికలు లేకుండా రూపొనిందించారని విమర్శించారు. తాత ముత్తాతలు కొన్న భూమిలును ధరణి వల్ల మళ్ళీ పాత వాళ్ళకే పట్ట ఉండటంతో రైతులు చాల ఇబ్బందులు ఎదురుకొన్నారని గుర్తు చేశారు. పేద వారికి ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేసింది తమ ప్రభుత్వమని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్,500 సిలిండర్లు సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, దశాబ్దాల కల ఎస్సి వర్గీకరణ అమలు చేయడం జరిగిందని చెప్పారు.ఇంకా కొన్ని కార్యక్రమలను అమలు చేసుకోవాలి త్వరలోనే వాటిని అమలు చేసుకుందామని,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నామని వివరించారు.దీని ద్వార సుమారు 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ షేక్ సాబేర బేగం స్పెషల్ ఆఫీసర్ అఫ్జల్ బేగం , వైస్ ఛైర్మన్ గుండాడి రామ్ రెడ్డి , తహాసిల్దార్ సుజాత, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, ఎల్లారెడ్డిపేట డిప్యూటీ ఎమ్మార్వో మురళీకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిల్ల లింగం గౌడ్, వంగ గిరిధర్ రెడ్డి, బాల్రెడ్డి , గూడా విజయ్ రెడ్డి, రోడ్డ రామచంద్రం ఎడ్ల రాజకుమార్, ఏం సి డైరెక్టర్లు మండే శ్రీనివాస్ యాదవ్ పొన్నల తిరుపతిరెడ్డి గుల్లపల్లి లక్ష్మారెడ్డి మేడిపల్లి రవీందర్ గంట చిన్న లక్ష్మి బుచ్చగౌడ్ , గణేష్ నాయక్ శెట్టిపల్లి బాలయ్య ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# పేదింట్లో విరబూసిన విద్యా కుసుమం

**-తల్లి లేకున్నా.. ఇల్లు లేకున్నా గెలిచి నిలిచిన చిన్నారి అఫ్సనా**

**చిగురుమామిడి, ఏప్రిల్ 30 :** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన షేక్ హైదర్ మియా.. కుమారుడు గులాం హుస్సేన్ పెద్ద కుమార్తె అఫ్సనా సోని, గత ఐదు సంవత్సరాల క్రితం తన తల్లి మరణించినదని కుంగి పోలేదు, తండ్రి దినసరి కూలి అయినప్పటికీ కూతుళ్ళ గురించి అతడికి పట్టింపు చేయలేదని బాధపడలేదు, ఎవరి సపోర్ట్ లేకున్నా, తన అనుకున్న ఆశయం నెరవేర్చే దశలో అన్ని బాధలను దిగమింగుకొని, ఆత్మ విశ్వాసం ముందు అన్ని బలాదూర్ అని నిరూపించింది. ఎస్సెస్సీ ఫలితాలలో పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని బాలికల మైనార్టీ గురుకులంలో చదివి 511/600 మార్కులు సాధించింది. వీరికి ఉండేందుకు ఇల్లు కూడా లేని దుస్థితి. నిరుపేద ఇంట్లో విద్యా కుసుమంగా, అయిన వాళ్లు ఆదరించకపోయిన పుట్టెడు దుఃఖాన్ని దిగమింగుకొని ఈచిన్నారి విజయతీరాలకు చేరింది. చిన్నారి అప్సనాను ప్రభుత్వం చేరదీసి ఉన్నత విద్య కోసం కార్పొరేట్ స్థాయి



కళాశాలలో సీటు ఇప్పించే విధంగా చొరవ చూపాలని గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## శభాష్ కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్

**-పోగుట్టుకున్న పర్సులోని బంగారం, నగదు అందజేత**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 30 :** బుధవారం సాయంత్రం 7 గంటల సమయంలో బస్టాండ్ ఇన్ గేట్ వద్ద తీగలగుట్టపల్లి నివాసి శ సాలగ్రామ శైలజ పర్సును పోగొట్టుకున్నారు. బ్రాహ్మణ గృహిణిగా ఉన్న శైలజ పర్సులో నగదు రూ.1883/- మరియు సుమారు మూడు తులాలు బంగారు నల్లపూసల తాడు (విలువ సుమారు రూ.3 లక్షలు) ఉన్నాయి.ఈ పర్సును అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మహిళా కానిస్టేబుల్ వి.అశ్విని గ కనుగొన్నారు. ఆమె తక్షణమే దీనిని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. ట్రాఫిక్ సిఐ కరీముల్లా ఖాన్ సమక్షంలో, పర్సును శైలజకి అందులోని వస్తువులతో సహా అప్పగించడం జరిగింది.ఈ సద్గుణ చర్యకు శైలజ, ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ కరీముల్లా ఖాన్ మహిళా కానిస్టేబుల్ అశ్వినిని హృదయపూర్వకంగా అభినందించారు.

## కుల వివక్ష చూపితే కఠిన చర్యలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 30 :** కుల వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని కమాన్ పూర్ రెవెన్యూ ఇనస్పెక్టర్ స్రవంతి, ఏ ఎస్ ఐ రహీం అన్నారు. బుధవారం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై గ్రామాల్లో దళితుల పట్ల అంటరానితనం దేవాలయాల్లోకి రానీయకపోవడం, మరియు కులం పేరుతో దూషించడం వంటి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేడు మరికొన్ని గ్రామాల్లో కుల వివక్ష నడుస్తోందని అటువంటిది పూర్తిగా రూపుమాపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బొంతల లక్ష్మి, పోలీసు సిబ్బంది శ్రీనివాస్, కారోబార్ భీమరాజు అంబేద్కర్ సంఘం నాయకులు అవునురి శంకర్ ఇరుగురాళ్ల వంశీ అవునూరి ఓదెలు తోపాటు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో కరీంనగర్ మైనారిటీ గురుకుల బాలురు 3 విద్యార్థుల ప్రభంజనం

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 30 :** నిన్న పదవ తరగతి ఫలితలలో మొగ్దుంపూర్ లోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3 విద్యార్థులు తమ సత్తా చాటారు. 100% ఉత్తీర్ణత సాధించారు. పాఠశాల



విద్యార్థులు ఎం. నాగతేజ (HT NO: 2513104369) 563/600, ఎండీ. ఆసిఫ్ (HT NO: 2513104504) 541/600, బి. పవన్ కుమార్ (HT NO: 2513104307) 524/600, యు. అక్షయ్ (HT NO: 2513104311) 517/600 మార్కులు సాధించారు. ఎం. నాగతేజ 563 మార్కులతో కరీంనగర్ జిల్లా మైనారిటీ గురుకులలో ప్రథమంగా నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పోరాండ్ల చంద్రమోహన్ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందాన్ని కరీంనగర్ మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, కరీంనగర్ మైనారిటీ గురుకులాల ఆర్ ఎల్ సి సురేష్ అభినందించారు.

# కరీంనగర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయండి



చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 30: కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయకు మరోమారు విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అట్లాగే శాతవాహన వర్సిటీలో "ఖేలో ఇండియా" కింద మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో కొద్దిసేపటి క్రితం మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్ పై మూడు అంశాలకు సంబంధించి చర్చించారు. కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై గతంలోనే కేంద్ర కార్మిక మంత్రిని బండి సంజయ్ కలిసిన విషయం తెలిసిందే. ఈరోజు మరోసారి ఈ అంశంపై చర్చించారు. కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కరీంనగర్ జిల్లా కేంద్రం మెడికల్ హబ్ గా మారిందన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి అత్యధిక మంది ప్రజలు వైద్యం కోసం కరీంనగర్ కు విచ్చేస్తున్నారని తెలిపారు. ఉత్తర తెలంగాణలో బీడీ కార్మికులు, నేత కార్మికులుసహా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య అధికంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడంవల్ల తమ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. ప్రస్తుతం ఈ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది కార్మికులు వైద్య చికిత్సకు నోచుకోకుండా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.అనంతరం అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. నిత్యం అంబేద్కర్ స్టేడియంకు వేలాది మంది వస్తుంటారని, వారి సౌకర్యార్థం సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. "ఖేలో ఇండియా" పథకం కింద కరీంనగర్ లోని శాతవాహన వర్సిటీలో రూ.16 కోట్ల వ్యయంతో మల్టీ పర్పస్ హాల్ ఏర్పాటుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపారని చెప్పారు. దీనిపై స్పందించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(%ూాూ×%) అధికారులు ఇటీవల శాతవాహన వర్సిటీని సందర్శించి మల్టీపర్పస్ హాలు ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై నివేదికను రూపొందించి కేంద్రానికి పంపిన విషయాన్ని కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. బండి సంజయ్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సూక్ మాండవీయ కరీంనగర్ లో ఈఎస్ఐ ఏర్పాటు ప్రతిపాదనలను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపామని, ఆమోదం లభించిన వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు, శాతవాహన వర్సిటీలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు అంశాలను త్వరితగతిన పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి మన్సూక్ మాండవీయ ఆదేశించారు.

## కుల వర్ణ లింగ వివక్ష వ్యతిరేకంగా పోరాడిన బసవేశ్వర స్వామి

### -మాజీ మంత్రి జీవన్ రెడ్డి



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 30 : సమాజంలో కుల, వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా బసవేశ్వర స్వామి పోరాడారని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపు బసవ కూడలి వద్ద గల జగద్గురువు మహాత్మ బసవేశ్వర స్వామి విగ్రహానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పూలమాలలు వేసి బసవేశ్వర స్వామి జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని తెలిపారు.సమానత్వాన్ని బోధించిన అభ్యుదయవాది జగద్గురువు మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా,స్థానిక లింగాయతుల సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### -ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 30 : యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ,పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, కోటి 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వీరికి 2 వేల 289 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని, యాసంగి పంట కింద ఇప్పటి వరకు కొనుగోలు చేసిన 8 .8 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి ఎక్కడ రావద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులకు కేటాయించే ధాన్యం విలువలో 35% మాత్రమే మనం బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దాన్యం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. హార్వెస్టర్ల తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పంట కూతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.

# చింతలు తీర్చేందుకే ప్రజల చెంతకు ఎమ్మెల్యే ఆన్ వీల్స్

చురకలు విలేఖరి తిమ్మాపూర్ ఏప్రిల్ 30:రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మదిలో పుట్టుకొచ్చిన వినూత్న ఆలోచనే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం. ఈ కార్యక్రమానికి మే డే సందర్భంగా గురువారం శ్రీకారం చుట్టనున్నారు. ఇందుకు తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామం వేదిక కానున్నది.ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకే అధికారుల బృందంతో వాహనంలో కలిసి వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికక్కడే సత్వరం పరిష్కరించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం. మానకొండూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ప్రజలు ఎల్.ఎం.డీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సమస్యలు చెప్పుకునేందుకు నిత్యం తండోపతండాలుగా రావడం,సాయంత్రం వరకు వేచి ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఇక ముందుకు ప్రజలు ఇబ్బందులు పడకుండా, ఎవరిని తోడుగా వెంటబెట్టుకొని రాకుండా ఉండేందుకు ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను అక్కడే పరిష్కరిస్తే బాగుంటుందనే ఉద్దేశంతోనే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం రూపుదిద్దుకుంది. దీంతో ప్రజలకు క్యాంపు కార్యాలయానికి వెళ్లే పరిస్థితి తప్పుతుంది. బస్సులు,ఆటోల్లోను తిరిగే అవసరం ఉండదు. సాక్షాత్తు ఎమ్మెల్యేనే ఇక నుంచి పల్లెబాట పడతారు. ప్రత్యేకించి రూపొందిన యాప్ ద్వారా




సమోదైన సమస్యలను పరిశీలించి మండలాల వారీగా ఆయా గ్రామాలకు వాహనంలో అధికారులను వెంటబెట్టుకొని వెళతారు. అధికారుల సమక్షంలో ప్రజలు నివేదించిన సమస్యలపై చర్చించి అక్కడికక్కడే పరిష్కరిస్తారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఎమ్మెల్యే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి పాటుపడతారు.

**-ప్రత్యేక యాప్‌లో ఫిర్యాదుల నమోదు**

ప్రజలు తమ సమస్యలు, విన్నపాలను నమోదు చేసుకోవడానికి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ పేరిట ప్రత్యేకమైన యాప్ ను రూపొందించారు. ఈ యాప్ ను ప్లే స్టోర్లో కూడా అందుబాటులో ఉంచారు. మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న సుమారు 2.28 లక్షల మంది ఓటర్ల ఐడికి అనుసంధానం చేశారు. ఓటర్లు తమ సమస్యలను నేరుగా ఈ యాప్ లో నమోదు చేసుకుంటే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తారు.

**ఎమ్మెల్యే ఆన్ వీల్ వాహనంలో ఆధునిక సౌకర్యాలు**

ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం కోసం వాహనాన్ని ప్రత్యేకంగా రూపొందించారు.ఈ వాహనంలో అధునాతన సౌకర్యాలు కల్పించారు. కంప్యూటర్, ప్రింటర్, స్టేషనరీ, సౌండ్ సిస్టమ్ తోపాటు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఫిర్యాదులు నమోదు చేయడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచుతారు. నమోదైన ఫిర్యాదులు పరిష్కారమైనా, కాకపోయినా వాటి స్టేటస్ తెలుసుకునే అవకాశాన్ని ప్రజలకు కల్పించారు. ఎమ్మెల్యే కోసం టేబుల్, చైర్, అధికారులు కూర్చొనేందుకు వీలుగా సీట్లు ఏర్పాటు చేశారు. ఈ వాహనంలో వారంలో మూడు రోజులపాటు గ్రామాల్లో పర్యటిస్తారు.

**సమస్యల పరిష్కారానికే ప్రజల చెంతకు : ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

ప్రజల చెంతకే వెళ్లి సమస్యలు పరిష్కరించాలన్నదే ఎమ్మెల్యే ఆన్ వీల్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. సమస్యలు చెప్పుకునేందుకు నిత్యం వందలాదిగా ప్రజలు క్యాంపు కార్యాలయానికి రావడం, ఇందుకోసం వ్యయ ప్రయాసలకు గురికావడం,ఇలాంటి పరిస్థితుల్లో వారి ఇక్కట్లను దూరం చేయాలనే తలంపుతోనే ఎమ్మెల్యే ఆన్ వీల్ కార్యక్రమ రూపకల్పన జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ప్రజల చెంతకు వెళ్లి సమస్యలు పరిష్కరించడం వల్ల కలిగే ఆనందాన్ని వారి ముఖాల్లో చూడాలన్నది కూడా ఇందుకు మరో కారణమని ఆయన పేర్కొన్నారు. మండల రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్అండ్ బీ, పోలీస్, వైద్య, విద్య, విద్యుత్, తదితర శాఖల అధికారులతో జరిపే ఈ కార్యక్రమం ద్వారా చాలా వరకు ప్రజల సమస్యలు పరిష్కార మవుతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. మంచి ఉద్దేశంతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు,అధికారులు భాగస్వాములు కావాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.